పొగాకు వేలం మార్చి 9నుండి ప్రారంభం

మర్రిపాడు,ఫిబ్రవరి7ప్రభాతవార్త: మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో మార్చి 9వ తేదీ నుండి పొగాకు వేలం ప్రారంభమవుతుందని పొగాకుబోర్డు సెక్రటరీ, ఇన్‌చార్జ్ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం డిసిపల్లి వేలంకేంద్ర పరిధిలోని గుండెమడకల, భైరవరం, డిసిపల్లిలోని పొగాకు పంటను, పొగాకు ఆకు రెలుపులను క్యూరింగ్, గ్రేడింగ్‌ను పరిశీలించారారు. అనంతరం రైతులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు రైతుల సంక్షేమం కోసం పొగాకు బోర్డు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పొగాకు రైతుల కోసం తుఫాన్ వలన పంట దెబ్బతిన్న రైతులకు వడ్డీల ఏని రుణం 10వేల రూపాయలు ప్రతి రైతుకు ఇవ్వనున్నామన్నారు. పొగాకు పంట ఇన్సూరెన్స్ కొరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. ప్రొడక్షన్ మేనేజర్ కృష్ణశ్రీ మాట్లాడుతూ పొగాకు పంట ప్రతి వేలం కేంద్రంలో గత ఏడాదికన్నా చాలా ఎక్కువ పెరిగిందని, రైతులందరూ పొగాకును తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడి తీసేవిధంగా పండించాలని, పొగాకుబోర్డు, సిటిఆర్ఐ సూచనలను అనుసరించి అధిక నాణ్యతగల పొగాకును పండించాలని, ఈనెల 28వ తేదీలోపు లైసెన్సును రెన్యువల్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు డిసిపల్లి వేలం కేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్, రీజనల్ మేనేజర్ ఆఫీసులో పనిచేస్తున్న వేలం నిర్వహణాధికారి సిద్ధిరాజు, రైతు సంఘం నాయకులు, రైతులు , పొగాకుబోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయండి

నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి, కొళాయి, డ్రైన్‌లు, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లకై రెవెన్యూ శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని కమిషనర్ హరిత రెవెన్యూ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ అధికారులు పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, ఇప్పటికీ డిమాండ్ నోటీసులు జారీ చేయని కమర్షియల్ భవనాలను గుర్తించి వారికి తుది నోటీసు జారీ చేసి, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయ భవనాలకు పన్ను నోటీసులు జారీ చేసి వసూళ్లు చేయాలని కమిషనర్ సూచించారు. మొండి బకాయిదారులను గుర్తించి వారికి సంబంధించిన ఆస్తును జప్తు చేయాలని, కొళాయి డ్రైను కనెక్షన్లు తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ అద్దె షాపుల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని, బాకీ చెల్లించని వారిని షాపుల నుంచి వెంటనే ఖాళీ చేయించాలని సూచించారు. షాపుల అద్దెను క్రమం తప్పకుండా ప్రతి నెల వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ అద్దె షాపుల కేటాయింపులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి వివరాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా ఉంచాలని, ఖాళీగా ఉన్న షాపులను గుర్తించి వెంటనే వేలం నిర్వహించి అద్దెకు ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు.
నోటీసులు జారీ చేయాలి... నగరవ్యాప్తంగా ప్రతి భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణ పనుల యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. పన్ను వసూళ్లలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు వారాంతపు లక్ష్యాలను నిర్దేశించి ఫోటోలను గ్రూపులో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రెవెన్యూ అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ అవరోహణ.. వైభవంగా వసంతోత్సవం

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ప్రాత:కాలమునే రుత్విక్కులు ధ్వజ అవరోహణ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి వసంతోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జి. జానకిరామయ్య- రమాదేవి దంపతులు వ్యవహరించారు. స్వామివారికి ఏకాంతసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జి. గురుస్వామి-పద్మావతి దంపతులు వ్యవహరించారు.

వైసీపీ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉలవపాడు,గుడ్లూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త గృహసాధులు శిక్షణా కార్యక్రమం వైసీపీ ఆధ్వర్యంలో రోజూ కొనసాగుతోంది.మంగళవారం నియోజకవర్గ పరిధిలోని గుడ్లూరు,ఉలవపాడులో వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు,గృహసాధుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణా శిబిరానికి శాసన సభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డితో పాటు ఏపి మాదిగ కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ పరిశీలకులుకొ మ్మూరి కనకారావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడుమహీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గృహసారథుల పాత్ర కీలకమన్నారు.మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డిని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఏపీలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలు కులం, మతం,పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వ పాలన కు,ఇప్పటి ప్రభుత్వ పాలనకు వ్యత్యాసం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.వైసీపీ కన్వీనర్లు,గుడ్లూరు,ఉలవపాడు జడ్పీటీసీ సభ్యులు వెంకటరామిరెడ్డి,చేవూరి అరుణ,ఎంపీపీలు మస్తానమ్మ,రమేష్,ఎంపీటీసీ, సర్పంచ్‌లు,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వార్డువాలంటీర్లు, వైసీపీముఖ్యనేతలు హాజరైయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురికి కిట్లు అందజేశారు.

సీఎస్ఆర్ కింద రూ.14.5 లక్షల చెక్కు అందజేత

నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద సామాజిక బాధ్యతతో సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు ముందుకు వచ్చి ప్రభుత్వానికి తన వంతు సహకారం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ముత్తుకూరు మండలంలోని పంటపాళెంలో గల సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేటు లిమిటెడ్ యూనిట్ హెడ్ పి.వి.చంద్రమౌళి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబును కలిసి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద రూ.14.5 లక్షల చెక్కును అందజేశారు. వీరి వెంట పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతీ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

కామాక్షితాయికి లక్షకుంకుమార్చన

బుచ్చి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైనజొన్నవాడలోని శ్రీమల్లి కార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో అత్యంత భక్తి శ్రద్ధల నడుమ అమ్మవరికి లక్షకుంకుమార్చన ను అర్చకులు,వేదపండితులునిర్వ హించారు. అమెరికాకు చెందిన నేరెళ్ళ కిరణ్‌కుమార్,శ్రీదివ్య,అక్షయ,కృతిక, ఉభయకర్తలుగావ్యహరించారు. పూజా కార్యక్రమాలభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం చైర్మన్ పుట్టాలక్ష్మీ సుబ్రమణ్యనాయుడుదంపతులు,కార్యనిర్వహణాధికారి జొల్లువెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు.

సమిష్టి సహకారంతో రూరల్ ప్రాంత అభివృద్ధి

నెల్లూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త-విద్య రాష్ట్రముఖ్యమంత్రి ఆశీర్వాదంతో, నెల్లూరు రూరల్ ప్రాంతంలోని అందరి సమీష్టి కృషితో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఎంపీ, వైకాపా పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని మినిబైపాస్‌లో గల ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలతో నెల్లూరు రూరల్‌ల ఓరాజకీయ అనిశ్చితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి నేరుగా ఈ విషయంలో చొరవతీసుకుని తనకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించటం జరిగిందన్నారు. పార్టీకి విదేయతగా ఉంటూ, తనకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యేలకు, కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతు ఇచ్చి నాయకులకు, కార్పొరేటర్లకు బెదిరింపు కాల్స్ వచ్చాయని, వస్తున్నాయని, ఇటు వంటి రౌడీరాజకీయాలను, రూరల్‌లో దౌర్జన్యాలను తాము ఉపేక్షించబోమన్నారు. వైకాపా పార్టీ తరపున చిత్తశుద్ధితో పనిచేసి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టంచేశారు. గతంలో మాదిరిగా కాకుండా నిత్యం స్థానిక నాయకులకు, కార్యకర్తలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. స్థానికంగా ఏ సమస్యలను ఉన్నా స్వచ్ఛందంగా, అప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటి సాధనకోసం కృషిచేస్తామన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వ్యాపారులు,ఇకనుండి ఎవ్వరికి బయపడాల్సిన అవసరం లేదని, అధికారులు వారి పాత్ర మేరకు సేవ్చగా విధులు నిర్వహించుకోవాల న్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపుకోసం అందరూ సైనికుల్లా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయనకు మద్దతుగా నిలిచిన నాయకులను, కార్పొరేటర్లను ఘనంగా తస్కరించారు.ఈ కార్య క్రమంలో విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డిరంగా రెడ్డి,నాయకులు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, మేఘ నాద్‌సింగ్, రాజా, మహేష్ పాల్గొన్నారు.

సముద్రంలో విహారానికి వెళ్లి చిక్కుకున్న 9 మందిని రక్షించిన పోలీస్

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త సముద్రస్నానం ముగించుకొని 9 మంది స్నేహితులు సముద్రంలో బోటులో విహారానికి వెళ్లి నడిసంద్రంలో చిక్కుకొని త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడుతున్న వారిని పోలీసులు రక్షించడంతో ప్రాణాపాయం తప్పింది. క్షణం క్షణం ఉత్కంఠతగా తీర ప్రాంతంలో నెలకొనింది. పోలీస్ బృందాలు తీర ప్రాంతాలకు తరలివెళ్లాయి. ఈ సంఘటన మంగళవారం జరిగింది. కావలి డిఎస్పీ వెంకట రమణ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. 9 మంది స్నేహితులు కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం సముద్ర తీరానికి వెళ్లారు. పడవ మాట్లాడుకున్నారు. బోటులో 9 మంది ఎంతో ఉత్సాహంగా ఎక్కారు. దాదాపు రెండు కిలో మీటర్ల మేరకు సముద్రంలోకి వెళ్లారు. ఉన్నపళంగా పడవ చెడిపోయింది. తెలుసుకున్న ఒక్క క్షణంలో ఈ 9 మంది స్నేహితుల గుండెలు గుబేలమన్నాయి. అదే సమయంలో పడవ యజమాని మద్యం మత్తులో తూగుతూ పడవలోనే పడిపోయాడు. ఇక 9 మంది భగవంతుడిని వేడుకుంటూ సమయస్ఫూర్తితో 112కు కాల్ చేశారు. నడిసంద్రంలో చిక్కుకున్నామని ప్రాణాలు కాపాడాలని వేడుకున్నారు. 112 కాల్ నుంచి సమాచారం అందుకున్న పోలీసులు తీర ప్రాంతానికి పరుగులు తీశారు. మత్స్యకారులతో మాట్లాడి పడవలో 9 మంది నిలిచిపోయిన ప్రాంతానికి వెళ్లారు. పోలీస్ బృందాన్ని చూడడంతో ఊపిరిపీల్చుకున్నట్లయింది. 9 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, ఎస్ఐ వీరేంద్రబాబు, ఎఎస్ఐ తిరుమలరెడ్డి తదితరులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 9 మందిని రక్షించేందుకు నడిసంద్రంలోకి వెళ్లి రక్షించడంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఒడ్డుకు చేరిన 9 మంది పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తీర ప్రాంతంలో డిఎస్పీ వెంకట రమణ 9 మందితో మాట్లాడారు. ఇలాంటి సాహసాలు చేయవద్దని తెలిపారు.

ఊపిరిపీల్చుకొని ఒడ్డుకు చేరిన 9 మంది... కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం, కావలికి చెందిన 9 మంది స్నేహితులు సముద్రంలో విహారానికి వెళ్లి పోలీసుల సహాయంతో బయటపడ్డారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరుకు చెందిన కందుకూరు సాయి, ఎస్.హరి, బెల్లంకొండ వెంకటేష్, బైనబోయిన మధు, ఎ.సుబ్రమణ్యం, రాచూరి శ్రీను, వై.తేజ (కావలి అంబేద్కర్‌నగర్), బోగోలు మండలం కొండబిట్రగుంటకు చెందని గొల్ల రాజశేఖర్, చెన్నుబోయిన మనోహర్‌లు వున్నారని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు.

సంక్షేమ పాలనకు సారధి జగనన్న - ఎమ్మెల్యే

మర్రిపాడు,ఫిబ్రవరి7ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నప్పటి నుండి ప్రజారంజకపాలన సాగిస్తూ సంక్షేమ పాలనకు సారధిలా ఉన్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం బూదవాడ సచివాలయ పరిధిలో మంగళవారం నాడు అయినా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా నూతన సచివాలయ భవనాన్ని, రైతు భరోసాకేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అందర్ని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ ఫలాలు, పథకాలు అందరికి అందుతున్నాయా లేదా అని వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ లబ్ధికరపత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98శాతం హామీలను అమలు చేశారన్నారు. ప్రతి గ్రామంలో 90శాతం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు . ఆయన ఏర్పాటు చేసిన వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు ప్రస్తుతం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నా యన్నారు . వాలంటీర్లతోపాటు నూతనంగా గృహసారథులను నియమిస్తూ ప్రభుత్వం సంక్షేమ ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కృషి చేస్తున్నా న్నారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరోసారి దీవించి ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలన్నారు. తన సొంతమండల మైనందున మర్రిపాడు మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే సాగు, తాగునీరు అందించేందుకు సోమశిల హైలెవల్ ఫేస్-1, ఫేస్-2

పనులు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జెఎస్‌కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, తహసిల్దార్ హేమంత్‌కుమార్, ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావ్, మండలస్థాయి అధికారులు, బూదవాడ పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు .

వెటరన్ క్రీడాకారిణిని సత్కరించిన ఆర్టీసి డియం

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త అఖిల భారత 5వ మాస్టర్స్ క్రీడా పోటీల్లో పలు పతకాలు సాధించిన కావలి ఆర్టీసి ఉద్యోగి డాకారపు రవిప్రకాష్ సతీమణి పద్మావతిని ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ ఆర్టీసి ఉద్యోగి రవిప్రకాష్ సతీమణి పద్మావతి హైదరాబాద్‌లో జరిగిన క్రీడా పోటీలలో పాల్గొని పతకాలు సాధించి రాణించడం అభినందనీయమన్నారు. నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమయ్యే ఉద్యోగులకు కళలు,క్రీడలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఆర్టీసి ఉద్యోగుల పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు విద్యలో,కళ, క్రీడా రంగాల్లో ప్రతిభను చాటిచెబుతున్నారన్నారు. వారిని ప్రోత్సహించడం తమ బాధ్యత అన్నారు. ఆర్టీసి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు మాట్లాడుతూ తమ సంస్థ ఉద్యోగి భార్య పద్మావతి ఇటీవల జరిగిన మాస్టర్స్ క్రీడల్లో ప్రతిభను చాటిచెప్పి ఐదు బంగారు పతకాలతో సహా ఏడు పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. పతకాల గ్రహీత పద్మావతి మాట్లాడుతూ ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారిణి, విశ్రాంత వ్యాయామ అధ్యాపకురాలు కోటేశ్వరమ్మ శిక్షణ ప్రోత్సాహంతో నాసిక్, బెంగుళూరు, వారణాసి, తిరువనంతపురం తదితర నగరాలలో జరిగిన క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం జరిగిందన్నారు. కుటుంబ

సభ్యుల సహకారం,రెడ్‌క్రాస్ మహిళా విభాగం సభ్యులు పార్వతీశంకర్, జమున, మధురాంతకం నళిని,డాక్టర్ విజయమ్మ, డాక్టర్ నళినిపద్మ ప్రోత్సాహం మరువలేనిదన్నారు. సత్కరించిన ఆర్టీసి డియం, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది ఎస్.కె.మస్తాన్, బి.శ్రీను, రక్తకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణారావు, రెడ్‌క్రాస్ మేనేజర్ బి.ఎస్.ప్రసాద్, డాక్టర్లు నక్కా రేవంత్, రమ్య, భారతి, రక్తకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉడుము దూరిందని ఇల్లు మూత

పల్లెల్లో కొనసాగుతున్న మూఢ నమ్మకం

మనుబోలు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త మండలంలోని పిడూరు మిట్ట కాలనీలో ఉడుము ఇంట్లో దూరిందని ఇల్లు మూతవేసేశారు. ఉడుము, జెముడు, కాకి ఇంట్లో దూరితే మూడు నెలల నుండి ఆరు నెలల దాకా ఇల్లు మూత వేసి ఆ ఇంట్లో నివసిస్తున్న వారు వేరే ప్రాంతానికి వెళ్లిపోతారు. ఈ వైనం మంగళవారం ప్రభాతవార్త దృష్టికి వచ్చింది, ఈ పద్ధతి ఇప్పటిది కాదు అనాదిగా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న సంప్రదాయ ఆచారం. దీనిని మూఢ నమ్మకం అంటే గ్రామస్తులు ఒప్పుకోరు. అప్పటి రాజు శివాజీ ఉడుమునకు తాడు కట్టి కోట బురుజుల పైకెక్కి యుద్ధం చేసి రాజ్యాలను అస్తగతం చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. అలాగే ఉడుము మాంసం ఆయుర్వేదానికి ఎంతో దోహదపడుతుంది. అయితే ఉడుము మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లోకి వస్తే క్షణాల్లో ఆ ఇల్లు మూతపడుతుంది. ఇంట్లోకి వస్తే అరిష్టమని జరగరానివి జరుగుతాయని మూడు నెలలు లేదా ఆరు నెలల తర్వాత శాస్త్రోక్తంగా పూజలు చేసి కొత్త ఇల్లు ప్రవేశం చేసినట్లు చేస్తారు. ఈ క్రమంలో పిడూరు మిట్ట దళితవాడలో కాపురం వుంటున్న మన్నారుపు వెంకటేశ్వర్లు పిడూరు దళిత

కాలనీలో చెన్నకేశవ దేవాలయం పూజారి. ఆయన నివసిస్తున్న ఇంట్లో ఈ మధ్యనే ఓ ఉడుము దూరినట్లు ఆయన కోడలు చూసింది. ఇంట్లో ఉడుము వచ్చిన తర్వాత ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో కాపురం వుండకూడదని కుటుంబ సభ్యులు ఇల్లు బాయ్‌కట్ చేశారు. ఇంటికి తాళం వేశారు. ఇంటి చుట్టూ కంప వేశారు. నేరుగా పిడూరు మిట్ట నుండి మనుబోలు కోదండరామపురం పంచాయతీ బీసి కాలనీలోకి కుటుంబ సభ్యులు వచ్చి ఓ ఇల్లు బాడుగుకు తీసుకొని నివసిస్తున్నారు. ఈ ఇంట్లో ఉండి ఈ అరిష్టం పోయే వరకు పూజారి చెప్పేంత వరకు అక్కడే కాపురం వుంటారు. తిరిగి ఇంట్లో ప్రవేశం చేందుకు కొత్తగా ఇల్లు ప్రారంభిస్తే సాంప్రదాయ బద్ధంగా పూజలు పునస్కారాలు చేసి ఈ ఇంట్లోకి వస్తామని ఆ ఇంటి యజమాని వెంకటేశ్వర్లు తెలిపారు.



ఈనెల 10 నుండి జనసేన క్రీయాశీలక సభ్యత్వాలు

బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఈనెల 10 నుండి జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యాక్రమాలు నిర్వహిసు..న్నట్లు మండల ఉపాధ్యాక్షులు తుమ్మల ప్రసాద్ తెలిపారు.ఈ సభ్యత్వ కార ్యక్రమాలు ఈనెల 28 వరకు నిర్వ హించనున్నట్లు తెలిపారు.జనసేనాని పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం,జిల్లా అద ్యక్షులు మనుక్రాం త్‌రెడ్డి సూచనల మేరు క్రీయాశీలక సభ్యత్వాలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

కావలి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్‌లోని విశ్వశాంతి పాఠశాల వద్ద నిరుపేదలైన దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. విశ్రాంత ఉపతహశీల్దార్, హ్యాపీ సేవా సంస్థ గౌరవ సలహాదారులు మొగల్ సిరాజ్ మొగల్ కుమార్తె మొగల్ సమీరా, అల్లూడు రసూల్ దాతృత్వంతో నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా మాట్లాడారు. హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మిత్రుడు మొగల్ సిరాజ్‌బేగ్ సేవా కార్యక్రమాల్లో ఎల్లవేళలా ముందుంటారన్నారు. ఆయన కుమార్తె, అల్లూడు నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. దాతలు మొగల్ సమీరా, రసూల్‌ను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పలువురిని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, గౌరవ సలహాదారు మొగల్ సిరాజ్‌బేగ్, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్.ప్రసాదరావు, విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ రమణయ్య, చేవూరి ప్రభయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

భూపంపిణీలో అర్హులకు స్థానం కల్పించండి - ఆర్‌డిఒ

వింజమూరు,ఫిబ్రవరి7ప్రభాతవార్త: వింజమూరు మండలంలో ప్రభుత్వం పంపిణీ చేయనున్న భూ పంపిణీలో అర్హులకే స్థానం కల్పించాలని కావలి ఆర్‌డిఒ శీనానాయక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అర్హులై ఉండి ఎలాంటి భూమిని పొందనటువంటి వ్యక్తులు ఆ భూమిని అనుభవిస్తున్నప్పుడు వారిని అర్హులుగా గుర్తించాలన్నారు . ప్రస్తుతం రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. నందిగుంట, ఎ.కిస్తీపురం, జనార్ధపురం గ్రామాల్లో భూ సర్వే నివేదికలను సిద్ధం చేయాలన్నారు. సర్వేకి వెళ్ళే ముందుగా గ్రామంలో దండోరా వేయించాలన్నారు. అగ్రిమెంట్ లు కొనుగోలు చేసిన వారికి సాదా బైనామా అందుబాటులో ఉందని, వారు సచివాలయానికి వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 167జాతీయరహదారి నిర్మాణంలో దుత్తలూరు నుండి సోమలరేగడ వరకు భూసేకరణ పూర్తిచేశారన్నారు. ఆర్‌అండ్‌బి , రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించామన్నారు. కావలి నుండి సీతారామపురం వరకు నిర్మాణంలో రహదారి పూర్తయితే వాహనాల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండడంతోపాటు ఈ ప్రాంత వాసులకు ఉపాది అవకాశాలు కలుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పారవీంద్రబాబు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు , విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గృహ సారధులకు శిక్షణ

అనంతసాగరం,ఫిబ్రవరి7ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంత సాగరంలోని నేషనల్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఉదయం 11గంటలకు గృహసారధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. సిచవాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, వెఎస్ఆర్‌సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఎన్టీఆర్ !

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి అండగా నిలిచారని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య ఆధ్వర్యంలో కావలి పట్టణంలో మంగళవారం గిరిజన సంక్షేమ సంఘం 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని కేకను కట్ చేశారు. ఆయనను దుశ్శాలువాలతో గిరిజనులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. అన్న నందమూరి తారక రామారావు గిరిజనులను అక్కున చేర్చుకొని ఆదుకోవడంతో టిడిపి పార్టీకి వారు వెన్నెముకలా వున్నారన్నారు. గిరిజనులు అభివృద్ధి చెందాలంటే విద్యే ఏకైక మూలమని ఎన్టీఆర్ భావించి గిరిజన పిల్లలు చదువుకునేలా పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా వుందన్నారు. గిరిజనులు బిడ్డల్ని బాగా చదివించి ఉన్నత శిఖరాలు వుండేలా పాటుపడాలన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని నక్క అని సంభోదించిన వారు కుక్కతో సమానమని దుయ్యబట్టారు. బోరుగడ్డ అనిల్ మగాడైతే కావలికి రమ్మని మాలేపాటి సవాల్ విసిరారు. వైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకొని వుండాలన్నారు. వైసిపి నాయకులు లాగా నోటికొచ్చినట్లు మాట్లాడే సంస్కృతి తెలుగుదేశం పార్టీకి కాదన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో గిరిజనులకు ఇంకా అండగా వుంటూ అభివృద్ధికి పాటుపడతామన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పోలా వెంకట రమణ, జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్, టిడిపి రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, కడప జిల్లా పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు రవికుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేకగుంట్ల నరసింహులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్ మాదిగ, కర్నూలు జిల్లా సంఘం అధ్యక్షులు చురసుర నరసింహులు, పొద్దుటూరు పట్టణ అధ్యక్షులు శ్రీను, నంధ్యాల జిల్లా అధ్యక్షులు మానుపాటి శేషు,టిడిపి మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, టిడిపి నేతలు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయిబ్రాహ్మణులు పాలాభిషేకం

కందుకూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: నాయిబ్రాహ్మణులు ఆలయ ధర్మకర్త మండలిలో సభ్యులుగా చేర్చే జివో ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ముఖ ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని చెప్పారు.రాష్ట్రంలో ప్రతి ఒక్కరికులాల మనోభావాలను ముఖ్యమంత్రి గౌరవిస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకుడు కొమ్మూరి కనకారావుతో పాటు,రాష్ట్ర నాయిబ్రాహ్మణ సేవా ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు,పలువురు ఆ సంఘం నాయకులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

రైతు బరోసా కేంద్రాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయ్యాలి

నెల్లూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త-విద్య: రైతుల అన్నీ సమస్యలకు ఒకే పరిష్కాంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు బరోసా కేంద్రాల నిర్వహణపై కేంద్రం సమాలేచన చేసి ఇతర రాష్ట్రాల్లో కూడా వీటిని అములు చేయ్యాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన పార్లమెంట్‌లో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల వివరాలు, ఎరువుల దుకాణాలకు పిఎం కిసాన్ సంవృద్ధి కేంద్రాలుగా మారు ్పకు కేం ద్రం చేస్తున్న చర్యలు, వాటి వివరాలు, రైతు సమస్యల సాధనకోసం రాష్ట్రం చేస్తున్న అభివృద్ధిలపై సమాచారం అందించాలని కేంద్ర మంత్రిని లిఖితపూర్వకంగా కోరంటం జరిగింది.దీనికి స్పందించిన కేం ద్ర మంత్రి భగవంత్ ఖుభా సమాదానంగా దేశంలో 289341 ఎరువుల దుకాణాలు ఉన్నాయని, రాష్ట్రంలో ఎరువుల రిటైల్ దుకాణాలు 13702 ఉన్నాయన్నారు. రాష్ట్రాల వారీగా పిఎం కిసాన్ సమృద్ధికేంద్రాలుగా 11030 రిటైల్ షాపులను మార్చటం జరిగిందన్నారు. అలాగే ఎరువుల రిటైల్ దుకాణాలను పిఎం కిసాన్ సంవృద్ధి కేంద్రాలుగా మార్చాలని నిర్ణయించటం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామ, మండల, బ్లాక్, సబ్ జిల్లా తాలూకా, జిల్లాస్థాయి ఎరువుల రిటైల్‌షాపులను మెడల్ ఫర్టిలైజర్ రిటైల్ షాపులను, ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మార్చనున్నామని తెలిపారు.

జగన్‌కి తగిన బుద్ధి చెప్పాలి

నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం: రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను దృష్టిలో ఉంచుకుని జగన్‌కి తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి.కృష్ణ కోరారు. మంగళవారం బుజబుజనెల్లూరులో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలు, దగాలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊరందూరు.సురేంద్రబాబు, మోటుపల్లి.బాలకృష్ణ యాదవ్, యద్దల.ప్రసాద్, ఆరుముళ్ళ.సురేంద్ర, సుభాని, పర్వీన్, సునైనా, శేషు, సిసింద్రి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉత్తమ భవిష్యత్తు

చేజర్ల,ఫిబ్రవరి7ప్రభాతవార్త: విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ ,మంచి నడవడికను అలవాటు చేసుకుంటే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు పేర్కొన్నారు .మంగళవారం చేజర్ల సివిఆర్ అండ్ ఎస్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగింగ్ , యాంటి స్మగ్లింగ్, మాదక ద్రవ్యాల నిషేదం, దిశచట్టంలపై అవగాహన కల్పించారు. 10వ తరగతి వరకు క్రమశిక్షణతో ఉన్న విద్యార్థులు కూడా ఇంటర్మీడియట్‌లో వ్యవసనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవహరిస్తే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. చెడు స్నేహాలు, అలవాట్లకు బానిసకాకుండా ఉంటే భవిష్యత్తు బంగారుబాటలు వేసుకోవచ్చన్నారు. ఆడపిల్లల పట్ల సత్పవర్తనతో మెలగాలన్నారు . మాదకద్రవ్యాలకు పాల్పడి ఎందరో విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకున్నారన్నారు. తమ భవిష్యత్తును కాపాడుకోవడం వారి చేతుల్లోనే ఉంటుందన్నారు. పెద్దలు, తల్లిదండ్రుల మాటలను పెడచెవిన పెట్టకుండా సక్రమమైన మార్గంలో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ టి.శ్రీధర్, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఈసారి మళ్లీ వైసిపికి పట్టంకడితే వలసలు పోవాల్సిందే

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ఒక్క చాన్స్ అంటూ ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహించారని, ఈసారి మళ్లీ పట్టంకడితే ప్రజలు వలసలు పోవాల్సిన దుస్థితి దాపురిస్తోందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి పట్టణ 38వ వార్డులోని వేటూరివారివీధి, పిచ్చిరెడ్డివారి వీధులలో మంగళవారం ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా మాలేపాటి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ పెద్దలతో మాటామంతి కలుపుతూ ఆకర్షిస్తూ మాలేపాటి మాట్లాడారు. మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి జరగక ప్రజలు నానా యాతనలు పడుతున్నారన్నారు. జగన్‌రెడ్డిని ఇక ఇంటి బాట పట్టించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా వుందన్నారు. ఈసారి జగన్‌రెడ్డి ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. వైసిపి పరిపాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత వుందో నారా లోకేష్ యువగళం పాదయాత్రను చూస్తే అర్థమవుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబునాయుడుతో సాధ్యమవుతుందన్నారు. ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పట్టాలన్నారు. కావలి నియోజకవర్గంలో వైసిపి దోపిడీ, అవినీతి, అరాచకాలు ప్రజలు తెలుసుకున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురడం ఖాయమన్నారు. ప్రజల్లో అలాంటి బావన ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కరేడులో మామిడి రైతులకు శిక్షణా కార్యక్రమం

ఉలవపాడు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మండలపరిధిలోని కరేడు ఆర్‌బికె సెంటర్‌లో మామిడి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఉద్యానవన అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమానికి పలువురు రైతులు హాజరైయ్యారు.మామిడిపూత,పిందె దశలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.తామర పురుగుల నివారణకు సూచనలు చేయాలని పలువురు రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.నివారణకు ప్రిప్రోనిల్ ద్రావణం,వేపనూనె కలిపి పిచికారీ చేస్తే పురుగు నివారణ పోతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సభ్యులు వంశీ కృష్ణ,మానస.పలువురు రైతులు హాజరైయ్యారు.

నేడు ఆధార్ డ్రైవ్ కార్యక్రమం

వింజమూరు,ఫిబ్రవరి7ప్రభాతవార్త: వింజమూరులోని శ్రీనేతాజీ వికాస్ జూనియర్ కళాశాలలో ఆధార్‌డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తారని ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. 3,4 సచివాలయాల పరిధిలోని ప్రజలు ఆధార్‌కార్డ్‌లో చిరునామా మార్పు, ఫోన్‌నెంబర్ లింక్‌చేయడం, వేలిముద్రలను అప్‌డేట్ చేయడం, 0-15సంవత్సరాల వయసు గల వారికి ఆధార్‌కార్డ్‌ను జారీ చేస్తారన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .

ప్రలోభాలకు లోనై చంద్రబాబు మాయలో పడొద్దు

కావలి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రలోభాలకు లోనై గత పాలనలో 23 మంది వైసిపి ఎమ్మెల్యేలు చంద్రబాబునాయుడు మాయలో పడ్డారని ఇప్పుడు కూడ కొంతమంది ఎమ్మెల్యేలు మరలా అదే ఉచ్చులో పడుతున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం హరిజనవాడలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అన్నగారిపాళెం ప్రజలు బ్రహ్మరథం పట్టి మహిళలు హారతులు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత పాలనలో ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చిన నారా చంద్రబాబునాయుడు ఆ తర్వాత దానికి సంబంధించిన మ్యానిఫెస్టోని కనిపించకుండా చేశారన్నారు. అదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో మందిని ఎమ్మెల్యేలుగా చేశారని అటువంటి ఆయనకు అన్యాయం తలపెడితే దేవుడు కూడా క్షమించడన్నారు. 2024లో అత్యధిక మెజార్టీతో ప్రజలు మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని

చేసుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, వైసిపి నాయకులు కొమరగిరి రాజు, కిషోర్, తిరుపతి, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రమాదేవి 125 వ జయంతి

బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ నందు రమాదేవి అంబేద్కర్ 125 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో దళితనాయకులు భీమతాటి వెంకటరమణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఘనతను కొనియాడారు. పేదరికంతో యుద్ధం చేసిన గొప్పయోధురాలని ఆయన కొనియాడారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పూర్తి సమయాన్ని కేటాయించారంటే రమాదేవి పూర్తి సహకారమేనని ఆయన వివరించారు. రమాదేవి జీవితం నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు.ఈకార్యక్రమంలో గంటా తిరుపాల్,చెన్నయ్య, వెంకటేశ్వర్లు,సురేష్‌బాబు, కిరణ్,నరేష్,మదిరి, శ్రీనివాసులు, సందీప్,వినోద్, భరత్,కార్తీక్,మనోహర్,చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలైన క్రీడాకారులకు అభినందనలు

బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కావలి నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన 98వ గ్రిగ్ మెమోరియల్ క్రీడా పోటీలలో విజేతలైన క్రీడాకారులను సోమవారం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అభినందించారు. ఈ క్రీడా పోటీలలో ఫుట్‌బాల్ సీనియర్స్‌లో ప్రథమ బహుమతి. జూనియర్స్‌లో రెండో బహుమతి, సాఫ్ట్‌బాల్, ఖోఖో,కబడ్డీ క్రీడలలో ద్వితీయ స్థానాన్ని, 400 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి విజేతలయ్యేందుకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు రమాదేవి, కోటేశ్వరరావు,సహచర ఉపాధ్యాయులను కూడా అయన అభినందించారు.

నార్తు తెలుగు బాప్టిస్ట్ చర్చి వార్షికోత్సవం

బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బోగోలు మండలం విశ్వనాధంరావుపేట నార్తు తెలుగు బాప్టిస్ట్ చర్చి 93వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ఆరాదన కార్య క్రమానికి కావలి సెంట్రల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ.కె.మూర్తిబాబు హాజరై సందేశాన్ని ఇచ్చారు. అనంతరం 500 మంది పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి డి.దేవదానం, సంఘం చైర్మన్ ఎ.మనోహర్, ఉపాధ్యక్షుడు బి.నిర్మల్‌కుమార్, కార్యదర్శి ఎ.ధనరాజ్, సంయుక్త కార్యదర్శి శివ, కోశాధికారి ఎన్.చంద్రహాస్. చైర్మన్ సి.హెచ్.నాగరాజు, సభ్యులు సునీల్‌కుమార్, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీకి కాంద్ర సతీష్‌నాయుడు చేయూత

బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బోగోలు మండలం ఎస్వీపాళెం గిరిజన కాలనీకి కాంద్ర సతీష్‌నాయుడు చేయూతనందిస్తున్నట్లు సతీష్‌నాయుడు యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఎస్వీపాళెం గిరిజన కాలనీలో తాగేందుకు మంచినీరు లేక, పక్కా గృహాలు మంజూరు కాకపోవడంతో వారి ఇబ్బందులను కాంద్ర సతీష్‌నాయుడు దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించారన్నారు. దీంతో సతీష్‌నాయుడు యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతితో పాటు భవానీ ఎడ్యుకేషనల్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కె.సింహాద్రిరావు, అవార్డు సేవా సంస్థ అధ్యక్షురాలు గోవాల బాలశైలజ, పీట్ల ప్రత్యూష్, జయంపు కనకయ్యలు సందర్శించారు. తక్షణమే గిరిజన కాలనీలో కాంద్ర సతీష్‌నాయుడు ఆధ్వర్యంలో తాగునీటి బోరును వేయిస్తామని ఇతర సమస్యలను కూడా సాధ్యమైనంత తొందరలో పరిష్కరించి గిరిజనులకు అండగా వుంటామని వారు ప్రకటించారు. దీంతో సతీష్‌నాయుడు బృందానికి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీరామ్‌నగర్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

అల్లూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: అల్లూరు మండల పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ మాట్లాడుతూ పేదల గోడు పట్టించుకోకుండా నిత్యావసర ధరలు విపరీతంగా ఈ ప్రభుత్వం పెంచిందన్నారు. సంక్షేమ పథకాలు కొందరికే పరిమితమవుతున్నాయన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఇదే కాలనీలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ఆయన తెలిపారు. అనంతరం అల్లూరు మండల రూరల్ అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని తెలిపారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, పొనకా హర్షిత్‌రెడ్డి,అలగర రమణయ్య, రామకృష్ణ, కత్తుల శ్రీకాంత్, చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి జగన్మోహన్‌రావు,గోళ్ల వెంకటేశ్వర్లు, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తుతో యువత చిత్తు అవుతున్నారు

ఇందుకూరుపేట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:యువత మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల బ్రతుకులు చిద్రమౌతున్నాయని ఎస్ఇబి సి.ఐ ఎం బాలకృష్ణా అన్నారు. ఇందుకూరుపేట మండలంలోని ముదివర్తిపాళెం కొమరిక గ్రామాలలో మంగళవారం ఆయన విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను అనర్థాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రార్థన చేయించారు.ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతు చెడు స్నేహలకు దూరంగా ఉంటు మంచి మార్గంలో వెళ్లాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ వాడడం వల్ల యువత చెడుమార్గాలలో వెళ్లడమే కాకుండా తల్లిదండ్రులకు కూడా చెడ్డపేరు వస్తుందని అన్నారు.మీ ద్వారా ఇంట్లో తల్లిదండ్రులు కూడా మార్పు రావాలని అన్నారు. అత్యవసర సమయాలలో 14500 కాల్‌సెంటర్‌కి పోన్ చేయాలని అన్నారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకొని చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలను అందరు కలిసి కట్టుగా ఎదుర్కోవాలని అన్నారు.24 గంటలు మీకోసం అందుబాటులో ఉంటామని ఎ అత్యవసర సమయంలో అయినా పోన్ చేయవచ్చునని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సమాజానికి మంచి పేరుతేవాలని కుటుంబానికి మంచి పేరు తేవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ముదివర్తిపాళెం పాఠవాల ప్రధానోపాధ్యాయులు సదనాందరావు, మహిళా పోలీస్ అర్షియా,ఎస్ఇబి సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచ్చివాలయాన్ని తనీఖి చేసిన ఎంపిడిఒ

ఉదయగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఉదయగిరి మండల పరిధిలోని బండగా నిపల్లి సచివాలయాన్ని ఉదయగిరి ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆఖస్మికంగా తనీఖి చేశారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేస్తు ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ హాజరు పాటంచాలని డ్రస్సుకోడ్ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించిన ఆయన ప్రజల నుండి వచ్చే అర్జీలను పై అధికారులకు తెలియజేస్తు వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా బండగానిపల్లిలో జరుగుతున్న ఉపాధీహామి పనులను పరిశీలించారు.కూలీల సంఖ్యను పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.ఈకార్యక్రమంలో ఇఎపిఆర్‌డి శ్రీనివాసులు,విఆర్ఒ అంజాద్, గాజుల ఇమ్రాన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వనరుల పరిరక్షణ మానవాళి మనుగడకు రక్షణ

వింజమూరు,ఫిబ్రవరి7ప్రభాతవార్త: వింజమూరు ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఐపిసి , ఎంఎస్‌కె ప్రాజెక్ట్ వారి సహకారంతో అస్వార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల సంరక్షణపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ ప్రసన్నకుమారి హాజరయ్యారు. ఉమ్మడి వనరుల సమితి సభ్యులకు, ఎన్‌జిఒ కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి వనరులను పరిరక్షించుకోవడం ద్వారా జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకోగలమని, తద్వారా మానవాళినే గాక, జీవకోటి మనుగడను కాపాడగలమన్నారు. మండలంలోని చాకలికొండ, ఊటుకూరు పంచాయతీల్లో ఉమ్మడి వనరుల సంరక్షణ కార్యక్రమాలను విధిగా నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామ ఉమ్మడి వనరుల్లో పలు రకాల విత్తనాలు చల్లడం, మొక్కలు నాటడం, రైతులకు ప్రకృతి సేధ్యంపై అవగాహన కల్పించడం , పొగాకు రైతులతో బ్యారన్‌దగ్గర కాలుష్య నివారణకు గాను పలు మొక్కలను నాటించాలన్నారు. ఎంపిడిఒ ప్రసన్నకుమారి మాట్లాడుతూ ఎన్‌జిఒ చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చాకలికొండ సర్పంచ్ ఉప్పిరెట్ల లక్ష్మీకుమారి, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, ఊటుకూరు కార్యదర్శి పెంచలయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, జడ్‌బి ఎన్‌ఎఫ్ ప్రతినిధులు శ్యామసుందర్, రొడ్డా రాంబాబు, అస్వర్డ్ ఎన్‌జిఒ సంస్థ సభ్యులు సాదం శ్రీనివాసరావ్, ఎస్.యా నాదయ్య, జ్యోతి శ్రీనివాసులు, గొల్లపల్లి సుధాకర్, చాకలికొండ, ఊటుకూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : జగనన్న కాలనీల్లో అర్హత కలిగిన వారందరికీ ఇంటి స్థలాలు ఇచ్చారని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని ఇళ్లు నిర్మించుకోవాలని పంచాయతీ కార్యదర్శి శివకుమార్, హౌసింగ్ అధికారులు సూచించారు. కోవూరులోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం హౌసింగ్ లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి మంచి అవకాశం పోతే మరలా రాదని, దీనిని దృష్టిలో పెట్టుకుని లబ్దిదారులు పూర్తిగా సహకరించాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇసుక, సిమెంట్, కమ్ములతో పాటు ఇంటికి సంబంధించిన పలు రకాల మెటీరియల్స్ కూడా అందజేస్తుందని వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజ నేయస్వామి దేవ స్థానంలో మంగళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబ ద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

ఆధార్ సీడింగ్ మరింత వేగవంతం కావాలి

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు సంబంధించి జాబ్ కార్డులను ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని డ్వామా కార్యాలయంలో జరుగుతున్న ఆధార్ అనుసంధాన ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి 75 శాతం పూర్తయిందని, మిగిలిన 25 శాతం కూడా పూర్తిచేయాలని ఈ సందర్భంగా ఆయన డ్వామి సిబ్బందికిసూచించారు.

9న టిడిపి మండల సర్వసభ్య సమావేశం

ఉదయగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఉదయగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 9 వతేది గురువారం ఉదయగిరి మండల సర్వసభ్యస మావేశం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు చింత ెనబోయి నబయ్యన్న యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు,కంభం విజయరా మిరెడ్డి,మాజీ జడ్‌పి చైర్మన్ పి చెంచలబాబుయాదవ్, తూర్పు రాయలసీమ పట్టుభద్రుల గ్రాడ్యుయేట్ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సమా వేశంలో పాల్గొంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు టిఎన్‌టియుటి తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులందరు పాల్గొనాలని ఆయన కోరారు.

ఇండ్లకు వెళ్లి పదొతరగతి విద్యార్థులను పర్యవేక్షిస్తున్న టీచర్లు

ఉదయగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఉదయగిరి మండలంలోని వెంగళరా వునగర్‌లో జడ్పి హైస్కూల్‌కి చెందిన హెచ్ఎం నూర్జహాన్ తమ స్కూల్‌కి సంబంధించిన పదోతరగతి విద్యార్థు లు ఇంటి దగ్గర స్టడి ఏ విధంగా చేస్తున్నారో తెలుసుకోవడానికి తానే స్వయంగా దుం పఎారిపల్లికొత్తపల్లి, గుడినరం,గ్రామాలలోసాయిం త్రం పూట సందర్శించారు.ఈ సందర్భంగా ఇంటి వద్ద చదువుతున్న విద్యార్థులను స్టడి అవర్‌లో ఏమైనా డౌట్లు ఉంటే పోన్ ద్వారా తనను సంప్రది ంచవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతు తమ పిల్లలకు స్కూల్‌లోనే చదువు చెప్పడం కాకుండా ఇంటిదగ్గరకు వచ్చి మా పిల్లల చదువు మీద శ్రద్ధ చూపిస్తున్న హెచ్ ఎం నూర్జహాన్‌కి తోటి ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.ఈకా ర్యక్రమంలో హెచ్ఎంతోపాటు పిజిక్స్ టీచర్ రఫి,ఇంగ్లీటీచర్ జ్యోతి శ్రీనివాసులు,తెలుగు టీచర్‌నాగేశ్వరావు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదు

పొదలకూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో వైసిపి పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదని మండల టిడిపి నాయకులు తలచిరు మస్తాన్‌బాబు పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జుననాయుడు విమర్శించారు.మంగళవారం పట్టణంలోని వినాయక మాన్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి తెలుగుదేశం నాయకులు నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాన్ని విస్తృతంగా ప్రజలకు అర్థం అయ్యేందుకు ఇంటింటికి వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాన తరువాత తక్షణ చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలు ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జమీర్,నరసింహులు,పిన్నెల ప్రభాకర్,పల్లారపు కృష్ణయాదవ్, టిఎన్ ఎస్ ఎప్ నాయకులు కలగట్ల సందీప్ తెలుగుయువత నాయకులు ఆదాల మురళీ,హరినారాయణ,కొంగి వెంకట రమణయ్య,కొంగి మస్తానమ్మ, వెంపులూరు అరుణ,రామలింగయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రావిల్ తరలిస్తున్న ట్రాక్టర్లు,జెసిబి సీజ్

సీతారామపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: సీతారామపురం వూర చెరువులో విచ్చలవిడిగా అక్రమంగా గ్రావిల్ తవ్వకాలు జరుపుతున్న స్థలంలో నాలుగు ట్రాక్టర్లను,ఒక జెసిబిని రెవిన్యూ అధికారులు ,పోలీసులు పట్టుకున్నారు. చెరువులో పూడికతీత పథకం కింద రైతుల పొలాలలో తొలవల్సిన మట్టిన వ్యా పారస్తులకు తరలించడంతో అక్రమా ర్కులకు కాసుల వర్షం కురుస్తొంది. అధికారుల కన్ను గప్పి లక్షలాది రూపాయాలు విలువ చేసే గ్రావిల్‌ని అక్రమంగా తరలిస్తుండడంతో కొంతమంది అధికారులకు సమాచారం ఇచ్చారు.దీంతో అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి జెసిబిని ,నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి తహసిల్దారు కార్యాలయానికి తరలించారు. అయితే చెరువు ఇరిగేషన్ శాఖ పరిలో ఉన్నప్పటికి ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోక పోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ఇకనైనా ఇలాంటివి జరగకుండా అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, గంగవరం
కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.4/2023 **టెండరు ప్రకటన** తేది 06.02.2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం,గంగవరం గ్రామ పంచాయతీ 2023-2024 సం॥నకు పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన వారిని ఆర్.ఓ.సి.నెం.4/2023 తేది 06.02.2023 నందు టెండర్లు ఆహ్వానించడం జరిగినది.సదరు టెండర్లలో పాల్గొనదలచినవారు తేది 15.02.2023 సోమవారం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందినపారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో ప్రకారము ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుపబడును.

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు
1	తేది 01.04.2023 నుండి 31.03.2024 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణ - 1, మంచి నీటి సరఫరా నిర్వహణ స్కీము పనులను చేయుటకు -1, వీధి విద్యుత్ దీపాముల నిర్వహణ -1 మొత్తం 3 (ముగ్గురు) నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందువరిచి టెండరు దాఖలు చేయగరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt.27.03.1999 మరియు GO MS NO.57, Dt.13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను.	100/- ఒక్కొ పోస్టుకు

సం/- జి.కరుణ కుమారి, పంచాయితీ కార్యదర్శి, గంగవరం గ్రామ పంచాయితీ.

జాతీయ మైనారిటీ కమీషన్ సభ్యురాలిని కలిసిన ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జియాఉల్‌హక్



నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షెహజాది తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్‌లో ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియాఉల్‌హక్ కలిసి పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకోపోయారు. అబ్బాస్ అలీ ఖాన్ మసీదు భూమి మాగుంట లేఅవుట్‌లో ఉన్న సర్వే నెంబరు 601, 602లో 8 ఎకరాల 77 సెంట్లు భూమి హైకోర్టులో స్టే ఉన్నా వక్ఫ్‌బోర్డు అధికారులు కేసు వాదించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ధోరణిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మర్రిపాడు మహబూబ్ బాషా భూములు ఆక్రమించుకుని కొందరు నాయకులు అన్యాయం చేస్తే స్థానిక తహసీల్దారు పోలీసులు దోషులకు సహకరించి బాధితుడిని నరకం చూపిస్తున్నారని కమిషన్ సభ్యురాలు మహబూబ్‌బాషాకు న్యాయం చేయాలని కోరారు. జామియా మసీదు భూమి సర్వే నెంబరు 618, 532ను సర్వే చేయమని గత రెండు సంవత్సరాలుగా వక్ఫ్ సర్వే కమిషన్ అధికారుల చుట్టూ తిరుగుతున్నా నిర్లక్ష్యం చేసి సమస్యను తప్పుదారి పట్టిస్తున్నారని వాపోయారు. స్థానిక రెవెన్యూ అధికారులు పోలీసులు వక్ఫ్ ఇన్స్‌పెక్టర్‌కు సహకరించడంలేదని తెలియజేశారు. నెల్లూరు వహాబ్‌పేటలో ఉన్న వక్ఫ్ భూములను రీ సర్వే చేయించి అన్యాక్రాంతం కాకుండా చూడాలని కమిషన్ సభ్యులను కోరారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్ కొనసాగించి మైనారిటీ విద్యార్థులు విద్యకు దూరం కాకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో షేక్ జమీర్, మొహమ్మద్ మిస్బాఉల్‌హక్, షేక్ అస్లాం, నెల్లూరు, తిరుపతి జిల్లాల వక్ఫ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

పొదలకూరులో శ్రీసంత్‌రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు

పొదలకూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం లో శ్రీసంత్ రవిదాస్ మహారాజ్ జయంతి ఉత్సవాలను మండల ఎస్‌సి మోర్చ అధ్యక్షులు మైలు పెంచలయ్య ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. పొదల కూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపీణి చేశారు.ప్రభుత్వ హాస్టల్‌లో పిల్లలకు వివిధ రకాల పండ్లు పంపీణి చేశారు.ముఖ్య అతిథిగా ఎస్‌సి మోర్చ జిల్లా అధ్యక్షులు ఎస్ మునికృష్ణయ్య పాల్గొన్నారు.ఎస్‌సి మోర్చ జిల్లా ప్రదానకార్యదర్శులు మాముడూరు రవీంద్రబాబు, బివాసు,బిజెపి పొదలకూరు మండల అధ్యక్షులు ముక్కు అయోధ్య రామయ్య, స్వచ్ఛాభారత్ మండల కన్వీనర్ పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

వింజమూరు,ఫిబ్రవరి7ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య, ఆరోగ్య సిబ్బంది , ఆశవాలంటీర్లు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ప్రిజిత పేర్కొన్నారు. స్థానిక పాత వైద్యశాలలో చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఎన్‌సిడిసి , గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు . బాలికలకు అందజేసిన యాప్‌లో సమగ్ర రిపోర్ట్‌ను పంపాలన్నారు. ఫామిలీ ఫిజీషియన్ రోగులకు మెరుగైన సేవలందించాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పిలు సమయపాలన పాటిస్తూ ప్రతి రోజూ 50మంది రోగులకు సేవలందించాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సృజన, సిహెచ్ఒ గిరికుమారి, పిహెచ్‌ఎన్ జయలక్ష్మి, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, షఫి, సంపూర్ణమ్మ, అమరజ్యోతి, సిబ్బంది గురవయ్య, మల్లిఖార్జున, చిన్నయ్య, ఆశవాలంటీర్ యూనియన్ నాయకురాలు అరుణ, ఎఎన్‌ఎంలు, ఆరోగ్య సహాయకులు , ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు .

క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఏపీ ఎన్జీవో అసోసియేషన్ భవనం నందు ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు, వెంకటస్వామి చేతుల మీదుగా గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ తేదీ అవుతున్నా ఇంకా జీతాలు కొన్ని శాఖల ఉద్యోగులకు జమ కాలేదని, ఉద్యోగులందరూ కూడా బ్యాంకులలో హోమ్ లోన్‌లు అయితేనేమీ, పర్సనల్ లోన్‌లు అయితేనేమి అప్పులు చేసుకుని 1వ తేదీ జీతాల కోసం ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉద్యోగులు ఉన్నారని ప్రతి నెలా ఉద్యోగులకు జీతాలు పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె.వి.సాంబశివారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డీఏలు, సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్ లోన్లు, వివిధ ఆర్థికపరమైన అంశాలను గూర్చి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్‌ను బలోపేతం చేసుకోవాలని, మీ పరిధిలో ఏమైనా సమస్యల

కామాక్షితాయి ఆలయానికి ఎల్ఇడిటివి బహుకరణ

బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానానికి నెల్లూరుకి చెందిన అమ్మవారి భక్తులు రామిశెట్టి పెంచలయ్య, పెంచలమ్మ దంపతులు కుమార్తె ప్రమీలా ఎల్ఇడిటివి బహుకరించారు. సిసి కెమెరాలు పర్యవేక్షణ నిమిత్తం 27 వేల రూపాయాలు విలువైన 43 ఇంచెల 4కె ఎల్.ఇ.డి.టి.విని ఆలయ చైర్మెన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు దంపతులకు అంద జేశారు. ఈసందర్భంగా దాతలకు ప్రతే్యకంగా దర్శనం కల్పించారు. అనంతరం దాతలను శేషవస్త్రంలో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

కావలి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒక వరం

కావలి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త కావలి నియోజకవర్గానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒక వరమని కావలి పట్టణ వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అండగా వుండాలని కోరారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 3,4 వార్డుల సచివాలయాల్లో 3,4,5,6 వార్డులకు చెందిన వార్డుల కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలన్నారు. ఎవరికైనా సమస్యలు వున్నట్లయితే ఆ సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ప్రజలకు అందుబాటులో వుండి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డిలకు మంచిపేరు తీసుకొచ్చి రాబోవు రోజుల్లో వారి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందరు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్రయాదవ్, పొనుగోటి అనూరాధ, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, మండలి కృష్ణారావు, కలికి శ్రీహరిరెడ్డి, షేక్ నాయబ్‌రసూల్, వార్డుల కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించాలి

మర్రిపాడు,ఫిబ్రవరి7ప్రభాతవార్త:రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అందచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చడంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులే కీలకపాత్ర పోషించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్‌తో కలసి సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని , పరిశీలకులు సింగసాని గురుమోహన్‌ను నాయకులు, ప్రజా ప్రతినిధులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు , వాలంటీర్లు, గృహసారధులు సమన్వయంతో పనిచేయాలని , ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఏ పథకంలోను అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి నగదు జమచేస్తుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన ప్రతి కుటుంబం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి రుణపడిఉంటామని చెబుతున్నారన్నారు. కుల,మల, పార్టీలకతీతంగా పథకాలను అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనేనని , ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయం ,వాలంటీర్ వ్యవస్థలకు దేశవ్యాప్తంగా మంచి పేరు వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమిష్టిగా అందరం కలిసికట్టుగా పనిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి వచ్చేలా కృషి చేద్దామని, అందుకు ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలు, విధులను నిర్వహించాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు గురుమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు . వారికి తోడుగా ప్రస్తుతం ఒక వాలంటీర్‌కు ఏర్పాటు చేసిన ఇద్దరు గృహసారధులు వైఎస్ఆర్‌సిపి అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి వాలంటీర్ వ్యవస్థ , పార్టీపరంగా గృహసారధుల వ్యవస్థ రెండు కళ్ళులాంటివన్నారు. ఈసందర్భంగా గృహసారధులకు అందజేసే కిట్‌ను , దాని ద్వారా సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు నిర్వహించాల్సిన విధులను వివరించారు . ప్రతి గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి అందజేస్తున్న పథకాలను వివరించడంతోపాటు సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించే దిశగా తమ దృష్టికి తేవాలని గురుమోహన్ కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మండల జెఎసి కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మండల మాజీ ఉపాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులునాయుడు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, మండల నాయకులు మందా రామచంద్రారెడ్డి, తూమల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యూయేట్ ఎన్నికల ప్రచారంలో టీడీపీ శ్రేణులు

కొడవలూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కొడవలూరు మండల కేంద్రం నందు మంగళవారం తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కందుకూరు నుంచి వచ్చిన నాయకులతో గ్రాడ్యూయేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశంపార్టీ బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ గెలిపించే దిశగా పాఠశాలలోని ఉపాధ్యాయులను మరియు ప్రభుత్వ కార్యాలయాల పలు అధికారులను కలసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కందుకూరి నాయకులు కోటేశ్వరరావు, మహబూబ్ భాషా పాల్గొన్నారు.

ముస్లింలను దగా చేస్తున్న వైసీపీ

నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం జగన్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి ముస్లింలను ప్రభుత్వం మోసం చేస్తోందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి సతీమణి సంధ్య ఆరోపించారు. మంగళవారం నగరంలోని 51, 52 డివిజన్లలో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రశాంత్, వెంకయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలకు కల్లబొల్లి మాటలు చెప్పి వారిని ఓటు బ్యాంకులుగా జగన్ వాడుకున్నాడన్నారు. విదేశీ విద్యతోపాటు, దుల్హన్ పథకాన్ని సైతం ఇవ్వకుండా వారిని నిట్టనిలువునా రోడ్డుపాలు చేశాడని విమర్శించారు. అమ్మ ఒడిని సైతం ఆపేసి, ఇతర పథకాలను అందించకుండా అందరిని దగా చేస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రావాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరు రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆశీర్వదించి తిరుగులేని మెజార్టీతో చంద్రబాబుని సీఎం చేయాలని పిలుపునిచ్చారు.షాహినా, కప్పిర.శ్రీనివాసులు, మొయినుద్దీన్, కువ్వారపు.బాలాజీ, కప్పిర.రేవతి, కమ్మ.కళ్యాణి, మస్తాన్, నవాజ్, గయాజ్ పాల్గొన్నారు.

యువత పారిశ్రామిక రంగం వైపు ఆలోచించాలి

నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: యువత పారిశ్రామిక రంగం వైపు ఆలోచించాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎ.సురేష్‌కుమార్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉద్యోగాలపై ఆశ పడకుండా స్వయం ఉపాధి రంగంలో ముందుకు పోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగం దొరకదని, కానీ ప్రతి ఒక్కరూ పారిశ్రామికవేత్తగా మారే అవకాశం ఉందన్నారు. సెట్విన్ సీఈవో పుల్లయ్య మాట్లాడుతూ యువజన సంఘాలు స్థాపించుకోవాలని, యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని కోరారు. క్రీడాకారులకు తమ సహకారం అందిస్తామన్నారు. ప్రముఖ మోటివేటర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ యువతకు నాయకత్వ లక్షణాలను సవివరంగా వివించారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వెబ్‌సైట్ సమాజంలో మార్పులు తెలుసుకోవాలని తమకు తెలిసిన సమస్యలను మీడియాకు తెలియజేయాలని ఆయన కోరారు. ఎన్‌వైకే జిల్లా కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలు విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని గ్రామస్థాయి నుంచి యువతలో చైతన్యం కలిగించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. మూడు రోజులు జరిగే కార్యక్రమాల్లో యువతీ యువకులు విరివిగా పాల్గొనాలన్నారు.

హౌస్ ఫర్ ఆల్ ఇండ్లకు మోక్షం ఎప్పుడో

నెల్లూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త-విద్య గత ప్రభత్వు హయాంలోనే నిర్మాణాలు పూర్తిచేసుకుని నివాసానికి సిద్ధంగా ఉన్న హస్‌ఫర్‌ఆల్ ఇండ్లను వైకాపా ప్రభత్వం అధికారంలోని వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఇంతరకు పేదలకు ఇవ్వకపోవటం దారుణమని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేయటంలో భాగంగా ఆయన చేపట్టిన పాదయాత్ర మంగళవారం నగరంలోని స్థానిక 18వ డివిజన్ లోపార్టీ కార్యకర్త వర్షన్ ఇంటివద్దనుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు సర్వేపల్లి కాలువకట్ట, సంఘం తదితర ప్రాంతాల్లో పేదలకు గుర్తించి హౌస్ ఫర్‌ఆల్ పదకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక పూరైందన్నారు. గత తెలుగుదేశం ప్రభత్వం ఇండ్లనిర్మాణాలు పూర్తిచేసినా నేటివరకు వైకాపా ప్రభుత్వం వాటిని పంపిణీ చేయలేదన్నారు. దీంతో పేదలకోసం నిర్మించిన ఇండ్లు శిదిలావస్థకు చేరుకున్నాయని, వెంటనే ఇండ్లను లబ్దిదారులకు అందించాలన్నారు. వైకాపా నిరంకుశ పాలకు రాష్ట్రంలోప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేవారు. అప్పులపాలు అయిన రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రంనుండి తరలిపోతున్నాయన్నారు. నిత్యావసరాల ధరలు పెరగటంతో సామాన్య మద్యతరగతి ప్రజల జీవన విధానం అగమ్మ గోచరంగా తయారైందన్నారు. దీనిని నివారించేందుకు ప్రజలు రానున్న ఎన్నికల్లో జనసేనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం స్థానిక ప్రజలకు జనసేన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్షన్, మణి, ప్రశాంత్‌గౌడ్, కంధర్, ప్రసన్న, శరవణ, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలలకు పరీక్షా పత్రాలు అందజేత

సీతారామపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త అన్ని ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలో 1 నుండి 8 వ తరగతుల విద్యార్థులకుసిబిఎ-2 పరీక్షలు మరియు 9,10 తరగతుల విద్యార్థులకు ఎఫ్ఎ-3 పరీక్షలునిర్వహించనున్నట్లు ఎంఇఒ షేక్ మస్తాన్ వలి తెలిపారు.ఈ పరీక్షలు 8 వతేది నుండి10 వ తేది వరకు జరగనున్నట్లు ఆయన తెలిపారు. 1 నుండి 5 వ తరగతి వరకు ప్రశ్నపత్రాలుఏరోజుకారోజు ఆయా స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు.అలాగే 6 నుండి 10 వరకు ప్రశ్నపత్రాలు ఏరోజుకారోజు ఎంఇఒ కార్యాలయం నుండి ప్రధానోపాధ్యాయులు తీసుకొని వెళ్లాలి. సిబిఎ పరీక్షలకు జవాబులను ఒఎంఆర్ నందు విద్యార్థులు భర్తి చేయాలని సూచించారు.

జెయిలి మెయిన్స్ ఫలితాల్లో విశ్వసాయి విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త-విద్య మంగళవారం విడుదలైన జెయిలి మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ పరీక్షల్లో కె.అఖిల్ 98.99శాతం పర్సంటైల్స్‌తో సత్తాచాటారు. ఈ సందర్భంగా విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతు తమ విద్యార్థులు 11మంది 90శాతంకంటే ఎక్కువ పర్సంటైల్స్‌ను సాధించి ప్రతిబ చూపారన్నారు. 31మందికి పైగా విద్యార్థులు 80శాతంకంటే అధికంగా పర్సంటైల్స్‌ను సొంతం చేసుకోవటం జరిగిందన్నారు. విద్యార్థుల నిరంతర కృషి, అధ్యాపకుల పర్యవేక్షణ, నూతన సాంకేతికతల వినియోగం, ఒత్తిడిలేని విద్యను అందించటంతో ఇంతటి ఘనవిజయాలు సాధించటం జరిగిందన్నారు. ఇందుకోసం కృషిచేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో జెయిలి అడ్వాన్స్‌లో కూడా వీరు విజయం సాధించాలన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. విద్యాసంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జెయిలి మెయిన్స్‌లో సత్తాచాటిన కృష్ణచైతన్య విద్యార్థులు

నెల్లూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త-విద్య: ఎన్‌టిఏ మంగళవారం విడుదల చేసిన జెయిలి మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తాచాటారు. సిహెచ్ అశోక్‌రెడ్డి 99.16 శాతంతో జాతీయస్థాయిలో ప్రథమర్యాంకు కైవశం చేసుకున్నారు. అలాగే ఎం.వెంకటసుశాంత్, వై.సాయి శ్రీపాదలు 99.7శాతంతో ద్వితీయస్థానాన్ని దక్కించుకున్నారు. వి.రితికా ప్రసన్నకు 98.6శాతం, కె.వెంకటశ్రీకృష్ణకు 98.02 శాతం పర్సంటైల్ దక్కాయి. ఈసందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కృష్ణచైనత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతు కృష్ణచైతన్య ఐఐటి ప్రోగ్రాం, కృష్ణచైతన్య-ఆకాష్ టై అప్ ప్రోగ్రామ్‌కు చెందిన తమ విద్యార్థులు జాతీయస్థాయి నీట్ ఫలితాల్లో ప్రథమర్యాంకులు సాధించటం హర్షనీయమన్నారు. నగరానికి చెందిన ఒకే క్యాంపస్ నుండి తమ విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు సాధింటచం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే 90కిపైగా పర్సంటైల్స్‌ను 16మంది విద్యార్థులు, 80కి పైగా పర్సంటైల్స్‌ను 26మంది విద్యార్థులు సాధించి సత్తా చాటారన్నారు. పటిష్టమైన విద్యాప్రణాళిక, అత్యాధుకిమైన వసతులు, ఏసీ క్యాంపస్, సడ్డీ మెటీరియల్, అనుభవం కలిగిన అధ్యపకబృందం, నిరంతరం పర్యవేక్షణలతో ఇంతటి విజయాలు సాదించటం జరిగిందన్నారు. అనంతరం ర్యాంకర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల డీన్ శిరీష్‌బాబు, అకడమిక్ డీన్ రాంగోపాల్‌రెడ్డి, అడ్మిన్ డీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వాడకం.. భవిష్యత్‌కు అంధకారం

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మాదకద్రవ్యాలను యువత అలవాటు చేసుకుంటే భవిష్యత్ అంధకారం కావడమే కాకుండా వారి కుటుంబాల సైతం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి సూచించారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు మాదకద్రవ్యాలపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి విజ్ఞాన కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా ఉందని, ప్రధానంగా విజయనగరం, ఒరిస్సా సరిహద్దుల్లో గంజాయి రవాణా ఎక్కువగా జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇటువంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మానసిక, శారీరక ఆరోగ్యాలను కాపాడుకోవాలని హితవు చెప్పారు. డ్రగ్స్ తీసుకునే వారిపై పోలీస్ శాఖ ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. భావిభారత పౌరులుగా తయారు కావాల్సిన విద్యార్థులు ఇటువంటి డ్రగ్స్‌కు అలవాటు పడడం మంచిది కాదని పేర్కొన్నారు. గీతాంజలి కళాశాలలో నో ర్యాగింగ్.. నో డ్రగ్స్ కు కట్టుబడి ఉండడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం ఒక మానసిక వ్యసనం అని, వీటి వినియోగం వలన కేవలం కృత్రిమమైన ఆనందం లభిస్తుందన్నారు. తర్వాత వ్యసనంగా మారి శరీరాన్ని మనస్సును పూర్తిగా బలహీన పరుస్తుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ అమెరికాతో సహా అనేక యూరోపియన్ దేశాలు డ్రగ్స్ మాఫియా చేతుల్లో బందీలుగా మారాయన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చక్కని భవిష్యత్ నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్‌లు ఉన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ర్యాలీ

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పోలీసులు మంగళవారం మాదకద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ గంగవరం గ్రామ రోడ్ల మీద ఈ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీలో రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సచివాలయ విధుల్లో నిబద్ధత పాటించాలి

నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అన్ని విభాగాల కార్యదర్శుల విధుల్లో నిబద్ధత పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 18/1, 18/2, 17/1 సాయి నిలయం స్ట్రీట్, కావేరినగర్, వడ్డిపాళెం సచివాలయాలను కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ పరిదిధిలో అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించి సూచించిన గడవు లోగా నిర్దేశించిన లక్ష్యాలను కార్యదర్శులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ఓటుకు ఆధార్ లింక్ చేసే కార్యక్రమాన్ని పటిష్టంగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. వలంటీర్ల ద్వారా అర్హులైన అందరికీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు మంజూరు చేయించాలని సూచించారు. వలంటీరు పరిధిలోని ప్రజలు అనారోగ్యాలకు సంబంధించిన వివరాలు, వారికి అందిస్తున్న చికిత్స గురించి ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కమిషనర్ సూచించారు. సిటిజన్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులన ప్రజలకు మరింత చేరువ చేయాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్‌ను విధుల నిర్వహణలో సచివాలయ కార్యదర్శులు తప్పక ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

జెయిలి మెయిన్స్‌లో ప్రతిభ చాటిన ఓవెల్ విద్యార్థులు

నెల్లూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త-విద్య మంగళవారం విడుదలైన జెయిలి మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. సిహెచ్.తన్మయి 97.39, పి.అభిలాష95.38, ఎం.ఉజ్వల్94.32, సిహెచ్ వినీత 94.20, పి.నాగా నంద్ 93.50, ఎం.సాయిధీరజ్ 92.06శాంతంతో ప్రతిభ చూపగా 20మంది విద్యార్థులు జెయిలి అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఓవెల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్.వేణు మాట్లాడుతు ఉత్తమ మైన అధ్యాపకులచే విద్యార్థులకు అత్యుత్తమమైన శిక్షణ ఇవ్వటం ద్వారా ఇటువంటి ఫలితాలు సాధించగలిగామన్నారు. ఇందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, అద్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఓవెల్ విద్యాసంస్థల సిఈఓ ప్రమీల మాట్లాడుతు విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని, జెయిని అడ్వాన్స్ ఫలితాల్లో కూడా వీరు ఉత్తమంగా నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.జిఎం మహదేవ్, ఎజిఎం గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ నాగార్జున సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ రికార్డులు పరిశీలించిన డిఎల్‌పివో

ఉలవపాడు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త కందుకూరు డివిజన్ పంచాయతీ అదికారి పి.పద్మజ మంగళవారం ఉలవపాడు మండలంలో పలు సచివాలయాలను సందర్శించారు.భీమవరం1,2వ సచివాలయాలను సందర్శించారు.ఉద్యోగుల రికార్డులను పరిశీలించడం జరిగింది.పంచాయతీకి సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారికి పలు సూచనలుసలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో చెంచమ్మ,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది హాజ రైయ్యారు.